సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 21, జనవరి 2024 పేజీలు - 8

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు : ట్రాఫిక్ సిఐ బి.డానియల్ కుమార్



**నల్లగొండ జిల్లా బ్యూరో**

శనివారం నాడు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 34 మందిని జెఎఫ్‌సిఎం కోర్టు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా వీరిలో ఒకరికి అయిదు రోజులు జైలు, ఒకరికి రెండు రోజులు జైలు మిగతా నలుగురికి ఒకరోజు జైలు మిగిలిన 28 మంది వ్యక్తులకు 30000 వేల రూపాయల జరిమానా విధించారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐతో పాటు ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

# పట్టబద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

### పాత్రికేయుల సమావేశంలో జిలా కలెక్టర్ హరిచందన దాసరి



**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో**

శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరంగల్-ఖమ్మం- నల్లగొండ పట్ట భద్రుల నియోజకవర్గంకు సంబంధించిన ఓటర్ జాబితా తాజాగా రూపొందించడం జరుగుతుందని తెలిపారు. గత ఎన్నికలలో ఓటర్‌గా నమోదైన వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 1 నవంబరు 2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణత చెందినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. లోకల్ ప్రాంతంలో నివాసితులై ఉండాలన్నారు. పట్టభద్రుల నియోజవర్గంకు సంబంధించి దరఖాస్తులను ఆర్‌డిఓ ఆఫీస్, తహసిల్దార్ కార్యాలయంలో స్వయంగా గాని లేదా ceotelangana.nic.in అనే వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా నమెదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ దరఖాస్తులను ఫిబ్రవరి 6వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు ఫిబ్రవరి 24 వ తేదీ నాడు ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉన్నట్లయితే ఫిబ్రవరి 24వ తేదీ నుండి మార్చి 14 వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు, మార్చి 29 వరకు పరిశీలించి, ఏప్రిల్ 4వ తేదీన తుది జాబితా ప్రచురించ నున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 12832 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె వివరించారు. మొత్తం గ్రాడ్యుయేట్ నియోజకవర్గం అన్ని జిల్లాలు కలిపి 77579 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ 2024 లో భాగంగా పార్లమెంట్ కు జరుగుతున్న సాధారణ ఎన్నికలలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు 18 సంవత్సరాలు నిండిన వారు జనవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ నెల 20,21 తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాలలో జిల్లా వ్యాప్తంగా స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు, పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓలు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 8వ తేదీన తుది జాబితా విడుదల చేస్తామని ఆమె తెలిపారు. ఈ సామవేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్, కలెక్టర్ ఎఓ మోతిలాల్, సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, ఎలక్షన్స్ డిటి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు జెండగే




బీబీనగర్,మేజర్,న్యూస్‌ః 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు జెండగే సూచించారు. శనివారం మండలంలోని 139,140141 పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు క్యాంపులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఓటు నమోదుకు ఫామ్6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. జిల్లాలో ఆదివారం కూడా అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఉదయం 9 నుండి సాయంత్ర5 వరకు బూత్ లేవల్ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదుకు అవగాహన కల్పించాలని 18 సంవత్సరాల యువ ఓటర్లను క్షేత్రస్థాయిలో గుర్తించాలని సూచించారు. అదేవిధంగా 25న జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటరు నమోదుకు ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్,బూత్ లెవల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండి ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే

యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్‌ః శనివారం ఆయన భువనగిరి పట్టణంలోని బాహర్ పేట్ 83, 85, 93, 94, 96 పోలింగ్ కేంద్రాలలో, బీబీ నగర్‌లోని 139, 140,141 పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు క్యాంపులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 20, 21 తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు బూత్ లెవెల్ అధికారులు అందుబాటులో ఉంటారని, అర్హులైన 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఓటు నమోదు ఫామ్ 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అధికారులు ఆబ్సెంట్, మరణించిన ఓటర్లను, ఫామ్ 8 మార్పులకు సంబంధించి నిబంధన ప్రకారం పరిశీలించి తొలగించాలని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదుకు అవగాహన కల్పించాలని, 18 సంవత్సరాల యువ ఓటర్లను క్షేత్ర స్థాయిలో గుర్తించాలని సూచించారు. జనవరి 25వ తేదీ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా క్షేత్ర స్థాయిలో ఓటరు నమోదుకు ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమాలలో తహసిల్దార్లు అంజిరెడ్డి, శ్రీధర్, బూత్ లెవెల్ అధికారులు ఉన్నారు.



# ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపెయిన్

### అర్హులైన వారందరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి



**నల్లగొండ జిల్లా బ్యూరో**

18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి యువతి, యువకులందరు ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు 20,21 తేదీలలో జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం నల్లగొండ పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు 116, 117, కాకతీయ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన 115 పోలింగ్ కేంద్రాలనందు ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెయిన్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వారిగా అర్హులైన నూతన ఓటర్లను గుర్తించాలని, 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులతో పాటు దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్‌లను ఓటర్లుగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఓటర్లకు వారి వివరాలలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించడం జరుగుతుందని, బిఎల్ఓలు ఇంటింటి సర్వే ద్వారా ఓటర్లను చైతన్యవంతులను చేయాలని, చనిపోయిన వారి వివరాలను జాబితా నుండి తొలగించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో బూత్ లెవెల్ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రవి, రహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 5-6 తేదీలలో బీసీ బిల్లు పెట్టాలని చలో ఢిల్లీ

### పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలి

వివరాలు 8లో

# బెల్టు షాపులలో మద్యం పట్టుబడితే కేసులు నమోదే

## కేసు నమోదు చేస్తామన్న ఎస్ఐ వీరబాబు






కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల పరిధిలో బెల్టు షాపులలో మద్యం పట్టుబడితే అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యాపారిపై, వారికి అక్రమంగా హోల్‌సేల్‌గా అధిక మొత్తంలో మద్యం విక్రయించిన దుకాణం యజమాని పై సైతం కేసులు నమోదు చేస్తామని కొండమల్లేపల్లి ఎస్సై వీరబాబు తెలిపారు. కొండమల్లేపల్లి పట్టణంలో నల్గొండ రోడ్డులో గతంలో సింధు వైన్స్ నడిపిన అడ్డలో ఒకరు బెల్ట్ షాప్ నిర్వహిస్తుండగా సమాచారం మేరకు డయల్ 100తో కొండమల్లేపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు అక్కడ ఉన్న 5 కాటన్ల బీర్లు, మూడు కాటన్‌ల క్వాటర్ బాటిళ్లు మద్యం స్వాధీనం చేసుకొని బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు. కొండమల్లేపల్లి పట్టణంలో వందల బెల్ట్ షాపులు కొనసాగుతుండగా నా పైనే ఇలాంటి కేసులు ఎందుకు పెడుతున్నారని పోలీసులను సైతం ప్రశ్నించినప్పటికి ఫిర్యాదులు వస్తే ఎవరిపైనైనా చర్యలు తీసుకోవడానికి కేసులు నమోదు చేయడానికి వెనుకాడబోమని ఎస్ఐ వీరబాబు తెలిపారు. శనివారం జరిపిన దాడిలో స్వాధీనం చేసుకున్న మందుతో పాటు, వ్యక్తిపై సైతం కేసు నమోదు చేస్తామని విచారణ చేస్తున్నామని ఎస్ఐ వీరబాబు తెలిపారు.

### పోలేపల్లి రాంనగర్‌లో

# గట్టు పీర్ల దర్గా ఉర్సు బ్రహ్మోత్సవాలు

## 21, 22, 23 తేదీలలో ఉత్సవాలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్‌లోని గట్టు పీర్ల దర్గా ఉర్సు బ్రహ్మోత్సవాలు, తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు పడకంటి జంగయ్య గౌడ్, దర్గా కమిటీ సభ్యులు, పోలేపల్లి రాం నగర్ ప్రజలు తెలిపారు. ఈ దర్గా పూర్వకాలంలో నిర్మించబడివెనది..ఇది ఎంతో పవిత్రమైన దేవాలయం. కనుక 21.01. 2024 ఆదివారం నుండి 23. 1 2024 మంగళవారం వరకు గట్టు పేర్ల దర్గా ఉర్సు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 21 ఆదివారం రాత్రి 11 గంటల నుండి తెల్లవారితే 22వ తేదీ సోమవారం ఉదయం 5 గంటల వరకు పోలేపల్లి గ్రామపంచాయతీ నుండి గంధము వంటే పై భక్తజన సందోహంతో ఊరేగింపుగా వచ్చి దేవునికి భక్తులచే మొక్కులు చెల్లించబడతాయని వారు తెలిపారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. 23వ తేదీ మంగళవారం ఉదయం చిరాకులు (దీపారాధనలు) ఉంటాయని వారు తెలిపారు ఉర్సు సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్‌తో పాటు, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, జడ్పిటిసి కంకణాల. ప్రవీణ వెంకటరెడ్డి దంపతులు, ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ దంపతులు, వివిధ పార్టీల నాయకులు, పలువురు అధికారులు, పెద్దలు హాజరవుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా ఉర్సు సందర్భంగా మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ ముత్తు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఉర్సు గురించి అధికారులకు సమాచారం ఇచ్చినట్లు నిర్వాహకులు జంగయ్య గౌడ్, ముజావర్ నిరంజన్ తెలిపారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌ను కలిసి ఆహ్వానించినట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మునుకుంట్ల శేఖర్ గౌడ్, జంగయ్య గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.




# అంగన్వాడి కేంద్రంలో మహిళల సాధికారత అవగాహన

## డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణవేణి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం ఉమ్మాపురం, చాకలి శెరిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలలో శనివారం మహిళా సాధికారత పై అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణవేణి, ఎమ్మార్వో శంషుద్దీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణవేణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆమె తెలిపారు. భాల్య వివాహలు నిర్మూలించడమే లక్ష్యంగా మహిళలు పనిచేయాలని ఆమె అన్నారు.మహిళలకు పూర్తిస్థాయి అవగాహన ఉండాలని 18 సంవత్సరాల వయస్సు నిండిన ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయాలని, 18 సంవత్సరం వయస్సు నిండని ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని, మహిళలు తెలుసుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, కిషోర భాలికలకు బాల్య వివాహలపై కనీస అవగాహన కలిగి ఉండాలని ఆమె తెలిపారు.మహిళలకు లింగనిర్ధారణ అబార్షన్స్ వంటివి చేయించడం చట్టరీత్యా నేరమని వారు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. ఆడపిల్లలను రక్షిద్దాం చదివిద్దాం అనే నినాదంతో మహిళలకు కిషోర భాలికలకు అవగాహన కల్పించి మహిళా సాధికారత మహిళల సర్వాత్ ముఖాభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని మహిళలు ఆర్థిక రాజకీయ సామాజిక స్వలంబన కలిగి ఉండటంతో అప్పుడే మహిళల సాధికారత అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆమె అన్నారు. జనాభాలో 50 శాతం ఉన్న మహిళలు ఆ స్థాయిలో అవకాశాలను అధికారం అందుకోవడం లేదు. మహిళలు ఇంకా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని మహిళల సాధికారతను సాధించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శంషుద్దీన్, సిడిపిఓ లావణ్య కుమారి, సూపర్‌వైజర్ శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ జ్ఞానేశ్వరి, అంగన్వాడి టీచర్స్ సుజాత, షమీం బేగం, టీచర్ వెంకటేశ్వర్లు, ప్రశాంత్, బిఎల్ఓ, ఆయాలు పాల్గొన్నారు. అదేవిధంగా వర్కాల గ్రామంలో జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సూపర్‌వైజర్ సుగుణ, అంగన్వాడి టీచర్, ఆయా, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి వైద్య సేవల పరిరక్షణ కోసమే జన ఆరోగ్య సమితి

## సర్పంచ్ తీగల కరుణ శ్రీ గిరిధర్ రెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : క్షేత్రస్థాయి వైద్య సేవల పరిరక్షణ కోసమే జన ఆరోగ్య సమితి ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి నెలలో నిర్వహించే జన ఆరోగ్య సమితి సమావేశంలో ప్రజల కందే వైద్య సేవలపై ఎలాంటి సమస్యలు ఉన్న తెలియజేయాలని స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో నిర్వహించిన జన ఆరోగ్య సమితి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రాలలో నిర్వహించే అన్ని రకాల సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా ఆరోగ్య జన సమితికి తెలియపరచాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ నాగేష్, నూతనకల్, యడవెల్లి గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 29న పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల నిర్వహణ

## ఎంఈఓ రాములునాయక్



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఈనెల 29న పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రాములు నాయక్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల నోటీ సులు విడుదల చేసి మాట్లాడారు.మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పాఠశాల లో కమిటీ ఎన్నికలను నిర్వహించనున్నట్లు ప్రతి తరగతి నుండి ముగ్గురు సభ్యు లను, చైర్మన్, వైస్ చైర్మన్, ఎక్స్ఆఫీసియో సభ్యులను, కో అప్టేట్ సభ్యులను ఎన్నుకోనున్నట్లు వారు తెలిపారు. ఆయా పాఠశాలలో సంబంధిత విద్యార్థుల జాబితాలను విడుదల చేసి, ఆ తరువాత జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి తుది జాబితాను విడుదల చేసి, ఎస్ఎంసి ఎన్నికల నిర్వహణ చేపట్టి తొలి సమావేశం నిర్వహించాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు వారు తెలిపారు.

# మామిడి తోటల పై సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి

## కె.వి.కె ఉద్యాన శాస్త్రవేత్త నరేష్



నూతనకల్, మేజర్‌న్యూస్ : రైతులు మామిడి తోటలపై సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించి అధిక దిగుబడులు సాధించాలని కె.వి.కె ఉద్యాన శాస్త్రవేత్త సి హెచ్ నరేష్, డి.ఆదర్శ్‌లు రైతులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో నిర్వహించిన మామిడి తోటల రైతుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రైతులు మామిడి తోటల కొరకు తీసుకోవలసిన ఎరువుల విషయమై యాజమాన్యం, ప్రస్తుతం సమయములో పూత రావడానికి మల్టీ కే (13:0:45) 10 గ్రా. మరియు ప్లానోఫిక్స్ 0.25 మి.లీ. లీటర్ నీటికి పిచికారీ చేయాలని, పిందె దశలో జీవన ఎరువుల వినియోగం, కోత దశలలో తీసుకోవలసిన పద్ధతులను గురించి తెలిపారు. మామిడి తోటలలో పండు ఈగ తీవ్రత కారణాలు తెలుసుకొని నివారణ చర్యలు పాటించాలని సూచించారు. ఉద్యాన అధికారినీ స్రవంతి మాట్లడుతూ ఉద్యాన శాఖ ద్వారా ఇస్తున్న సబ్సిడీ, ఆయిల్ పాం పంట సాగు విధానంలో ఆధునిక పద్ధతుల్లో పాటించాలని రైతులకు సూచించారు. అనంతరం రైతులకు మామిడి పంటలో కత్తిరింపులు గురించీ డెమో చూపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సుధీర్ రెడ్డి, రైతులు బుచ్చి రెడ్డీ, వెంకటమల్లు, వెంకన్న, సుందరయ్య, మల్లారెడ్డి యూనివర్సిటి, వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలి

## తహాసిల్దార్ శ్రీనివాసరావు



నూతనకల్, మేజర్‌న్యూస్ : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలని తహాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. ఓటరు నమోదు ప్రత్యేక ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని మిర్యాల, పెదనెమిల గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించి ప్రతి బిఎల్‌వో ఓటు నమోదు పై యువతి యువకులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ కేంద్రాల అధికారులు, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

# ఆటో దొంగిలించిన వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

## ఆటోను సైతం స్వాదీనం పర్చుకోనైనది

## సిఐ రాఘవేంద్ర రెడ్డి, ఎస్ఐ వీరబాబు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : ఈనెల 16వ తేదీన కొండమల్లేపల్లి పట్టణంలో వెంకటేశ్వర కాలనీ చెందిన ముడావత్ సుక్య తమ ఇంటి ముందు ఆటోను పార్క్ చేసి ఉంచగా గుర్తుతెలియని దొంగలు దొంగిలించడం జరగడంతో బాధితుడు అదే రోజు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా పోలీసులు తనకి నిర్వహించారు. ఎస్ఐ వీరబాబు కేసు నమోదు చేసుకొని విచారణ చేయగా ఆటో దొంగిలించిన వ్యక్తి రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం శ్రీనివాస కాలనీకి చెందిన వ్యక్తి కొప్పుల మహేష్‌గా గుర్తించారు. ఇతని కోసం విచారణ చేయగా మండల పరిధిలోని కోల్ ముంతలపాడు గేటు వద్ద తనిఖీ చేస్తుండగా గుర్తించి పట్టుకొని ఆటోను సైతం స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ ప్రకటనలో తెలియజేశారు. నిందితుడు ఆటో డ్రైవర్‌గా పని చేస్తాడని ప్రస్తుతం చింతపల్లి మండలం గడియ గౌరారంలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. నేరస్తుడిని రిమాండ్‌కు పంపనున్నట్లు సీఐ రాఘవేందర్ రెడ్డి, ఎస్సై వీరబాబు తెలిపారు. ఈ కేసు చేదించి నిందితుడిని పట్టు కోవడంలో ఎస్ఐ వీరబాబుతో పాటు పోలీస్ సిబ్బంది హేమూ నాయక్, బి.వెంకటేష్, జి.భాస్కర్‌లను ఉండడంతో సీఐ రాఘవేంద్ర రెడ్డి వీరిని ప్రత్యేకంగా అభినందించారు.

# 500 సంవత్సరాల కల సాకరమైతుంది

## – నూకల నరసింహ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణం పానగల్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రధాన మంత్రి పిలుపు మేరకు స్వచ్ఛ తీర్థ క్షేత్ర అభియాన్‌లో భాగంగా శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట కార్యవర్గ సభ్యులు నూకల నరసింహ రెడ్డి విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో భవ్య రామమందిరం నిర్మాణ కల సాకారం ఐతున్న సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేసారు. సుమారు 500 సంవత్సరాలనుండి అయోధ్య లో రామమందిరం నిర్మాణం కోసం పోరాటం నడుస్తుంది చివరికి సుప్రీం కోర్టు చారిత్రక తీర్పుతో రామమందిరం నిర్మాణనానికి అడ్డంకులు తొలిగిపోయి ఆలయ నిర్మాణ పనులు వేగవంతంగా జరిగింది, జనవరి 22 న భవ్య మందిరంలో బాల రామయ్య విగ్రహ ప్రతిష్ట జగనుంది, ఈసందర్భంగా ప్రజలఅందరూ ఆరోజు మన ఇంటిని శుభ్రం చేసుకొని ఇంట్లో పూజాకార్యమాలు చేసుకో ప్రతి ఒక్కరు మీ దగ్గరలో ఉన్న దేవాలయనికి చేరుకొని భక్తులందరు కలిసి సామూహిక శ్రీరామ సంకిర్తినాలు,భజనలు, పూజలు, చేస్తూ విగ్రహం ప్రతిష్ట కార్యక్రమం స్థానికంగా ఆలయాల్లో ఏర్పాటు చేసిన ఎల్ఇడి స్క్రిన్‌లో తిలకించాలని ప్రతిష్ట అనంతపురం అయోధ్య నుండి మన ఇంటి కీ చేరిన అక్షింతలు లను కుటుంబ సభ్యులందరికి అందించాలని, సాయంత్రం మన ఇంటి ముందు తప్పకుండ కనీసం 5 లేదా అంత కంటే ఎక్కువ ప్రమిదాలతో దీపాలను వెలిగించి బాణాసంచా కాల్చి దీపావళి వేడుక జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నల్లగొండ నియోజకవర్గం కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, నల్లగొండ పట్టణ బీజేపీ అధ్యక్షులు కంకణాల నాగిరెడ్డి, మీడియా ఇంచార్జ్ పెరిక మునికుమార్, పానగల్ శక్తి కేంద్ర ఇంచార్జ్ మహేష్, వెంకన్న, శ్రీకాంత్, నాగరాజు, రామ భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# క్రితుంగ రెస్టారెంట్ పున: ప్రారంభం

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : క్రితుంగా రెస్టారెంట్ వినోయోగదారుల మన్ననలు పొందాలని నల్గొండ మునిసిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ అన్నారు. శనివారం పట్టణములో హైదరాబాద్ రోడ్డులో క్రితుంగా రెస్టారెంట్‌ను బుర్రి శ్రీనివాస్ రెడ్డితో కలసి పున ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రెస్టారెంట్‌లో రుచి నాణ్యమైన వంటకాలు దొరుకుతాయని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జడ్పీటీసీ లక్సమయ్య గుమ్మల మోహన్ రెడ్డి, కౌన్సిలర్ గుర్రం ధనలక్ష్మి వెంకన్న, నిర్వాహకులు బండ కార్తీక్ రెడ్డి, శ్రీధర్ రెడ్డిలు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రోడ్లు, భవనాలు సినిమాటో గ్రఫీ మంత్రి వర్యులుకి శనివారం నల్గొండ జిల్లా ఆల్ ఇండియా బంజారా సంఘం అధ్యక్షులు, నల్గొండ జిల్లా డిప్యూటీ కలెక్టర్ రిటైర్డ్ ఆంగోత్ ప్రవీణ్ నాయక్, ఎల్.హేమా నాయక్, మాజీ సర్పంచ్ కేతావత్ నరసింహ నాయక్, ఆంగోత్ లచ్చు నాయక్, రిటైర్డ్ ఎస్ఐ నల్గొండ కార్మిక సంఘం అధ్యక్షుడు కెలావత్ నగేష్ నాయక్, కొర్ర అమర్ సింగ్ నాయక్, రమావత్ నాగార్జున నాయక్ లీగల్ అడ్వకేట్ ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం, రమావత్ రవి నాయక్ విద్యుత్ ఉద్యోగ సంఘం నాయకులు, రమావత్ జగన్ నాయక్ ఎస్‌బిఐ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు పాల్గొన్నారు.

# ఇంటింటికి శ్రీరాముడు జెండా, ప్రమిదలు, క్యాలెండర్, బాబా ప్రసాదం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : జనవరి 22 అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో ఇంటింటికి శ్రీరాముడి జెండా, ప్రమిదలు, క్యాలెండర్, బాబా ప్రసాదం సాయి సన్నిధి నుండి పంపిణీ చేస్తున్నట్లు శ్రీ సాయి సన్నిధి ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ గుప్తా తెలిపారు. 22వ తారీకు ప్రతి ఇంటిపైన జెండా కట్టి, సాయంత్రం దీపాలు వెలిగించి శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీర్వాదం తీసుకుందామని ఆయన అన్నారు.

# మల్లాపురంలో సర్వే చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

## ఫిర్యాదు పై అధికారుల సర్వే

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలోని మల్లాపురం గ్రామ సర్పంచ్ కర్రె వెంకటయ్య ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని, అక్రమంగా భవనం నిర్మించారంటూ మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణ కలెక్టర్ కు ఫిర్యాదు అందించారు. ఈ సందర్భంగా శనివారం రెండవ సారి విచారణలో భాగంగా తహశీల్దార్ వైటీ వెంకటేశ్వర్లు, ఎంపీఓ చంద్రశేఖర్, ఆర్ఐ విజయసింహారెడ్డి సంబంధిత రెవెన్యూ సర్వే నెంబర్ లో సర్వే చేపట్టి వివరాలు సేకరించారు. విచారణ పూర్తయిన వెంటనే నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నారు.

# ఐక్యమత్యంగా ఉంటే రాజ్యాధికారం సాధ్యమవుతుంది

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరిలోని లింగా బసవ గార్డెన్స్‌లో శనివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని కురుమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గొల్ల కురుమలంతా బీర్ల ఐలయ్యని డప్పు, డోళ్ల కోలాటాల మధ్య స్వాగతం పలికారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గొల్ల కురుమలంతా ఏకం కావాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలకుఅథితంగా మన గొల్ల కురుమబిడ్డలను గెలిపించుకోవలని కోరారు. మనమంతా ఐకమత్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమైవుతుందన్నారు. గొల్ల కురుమ బిడ్డలంతా చదువుకోవాలన్నారు. చదువు ఉంటేనే అటు వ్యాపారంలో గానీ, రాజకీయరంగంలో గాని, ఇతర రంగాల్లో ముందుఉండటానికి కారణమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,గొల్ల కురుమ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫెటిలేజర్ దుకాణాల ఆకస్మిక

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో శ్రీలక్ష్మినర్సింహ్మా, వినాయక, పిఏసిఎస్ రామలింగేశ్వర, ఫెర్టిలైజర్స్‌ను మాలతి ట్రేడర్సను, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని రికార్డులు పరిశీలించారు. ఈసందర్భంగా అనురాధ మాట్లాడుతూ రైతుల ఆధార్ కార్డు, చేతి ముద్ర వేయించి ఈపీఎఓ ద్వారానే ఎరువులు విక్రయించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పద్మజ, ఏఏఓలు పాల్గొన్నారు.

## ఆసర స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో

# గురుకుల పుస్తకాలు పంపిణీ

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు వచ్చే విద్యాసంవత్సరంలో 5వ తరగతి గురుకుల పాఠశాలలో చేరేందుకు ఫిబ్రవరి 11న నిర్వహించే గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సన్నద్ధమయ్యేందుకుగాను ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ గురుకుల స్టడీ మెటీరియల్స్‌ను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్దిరెడ్డి శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు జి.అండమ్మ, పి.భార్గవి, సంస్థ సభ్యులు గిరిబాబు, ఏల్లాచారి, శివసాయి, లింగస్వామి, సైదులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను సన్మించిన కురుమల యూత్ ఐకాన్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణ కురుమ సంఘం ఆధ్వర్యంలో శనివారం కురుమల యూత్ ఐకాన్, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమలు రాజకీయంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ మోటే లక్ష్మణ్, సెల్ వోజిటీ ఈతాపులరాజు, ఎంపీటీసీసభ్యులు గొర్లె నరసింహ, బర్ల డేవిడ్, మోటే మల్లేష్, మిర్యాల మల్లేష్, బండ లింగస్వామి, సింద్దం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో

# ఘోర రోడ్డు ప్రమాదం

## వ్యక్తికి తీవ్ర గాయాలు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది వ్యక్తికి తీవ్ర గాయాలైయ్యాయి. వివరాల్లోకి వెళ్లితే నల్లగొండ జిల్లా, నిడుమనూరు మండలం, రాజన్నగూడెం గ్రామానికి చెందిన పరమేశ్ తండ్రి రామయ్య అనే వ్యక్తి భువనగిరి నుండి నల్లగొండ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం టీస్ 05ఈజెడ్ 5081 నెంబర్ బైక్ పై వెళ్తుండగా హెచ్ ఆర్ 66 సి 7877 నెంబర్ గల కంటైనర్ లారీ రామన్నపేట మండల కేంద్రంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ఢీ కొట్టడంతో బైక్ పై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానిక ఏరియా ఆసుపత్రి కి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాల లందు ప్రవేశ పరీక్ష

*నల్లగొండ జిల్లా బ్యూరో*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మైనారిటీస్ రెడిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (టిఎంఆర్ఇఐఎస్)ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల నందు 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కొరకు ఆన్ లైన్ దరఖాస్తులను తేదీ 18.01.2024 తేదీ నుండి ప్రారంభించనైనది. నల్లగొండ జిల్లాను యూనిట్ గా తీసుకొని ప్రవేశముల కొరకు పరీక్ష నిర్వహించి మెరిట్ జాబితా ప్రకారం ప్రవేశములు కల్పించబడును. మైనారిటీ గురుకుల పాఠశాలల నందు 5వ తరగతిలో కొత్త సీట్ల కొరకు 6వ, 7వ 8వ తరగతులలో (కేవలము మైనారిటీ)ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశముల కొరకు దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ. 06.02.2024నల్లగొండ జిల్లాలోని (బాలికలు, బాలురు) మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలల నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం యందు కొత్త సీట్ల కొరకు దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ. 06.02.2024 గా ప్రభుత్వం నిర్ణయించింది. ఆసక్తి గల విద్యార్థినీ విద్యార్థులు ఆన్ లైన్ (అతర్జాలము)www.tmreistelangana.cgg.gov.in ద్వారా లేదా టిఎంఆర్ఇఐఎస్ మొబైల్ యాప్ గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోబడును. ఇట్టి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుంది. కావున మైనారిటీస్ విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకోవాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి టి. విజేందర్ రెడ్డి కోరినారు. మరిన్ని వివరముల కొరకు మీ దగ్గర్లోని మీ సేవ సెంటర్ లో, మైనారిటీస్ గురుకుల పాఠశాలలో లేదా జూనియర్ కళాశాలలో రీజినల్ లెవెల్ కో ఆర్డినేటర్ కార్యాలయం నందు సంప్రదించగలరు. ప్రిన్సిపల్ మొబైల్ నెంబరు నల్లగొండ (బాలురు)-9490895916, దేవరకొండ (బాలురు)-7331170859, నల్లగొండ జూనియర్ కాలేజీ (బాలురు)- 9959709588, అనుముల(బాలురు) -8184996782, అనుముల జూనియర్ కాలేజీ(బాలురు)-998508900, నల్లగొండ (బాలికలు)-7799240122, మిర్యాలగూడ(బాలికలు)-9703237853, నకిరేకల్(బాలికలు)- 7995057939, నకిరేకల్ జూనియర్ కాలేజీ(బాలికలు)-7207998960 వారిని సంప్రదించగలరని కోరారు.

సూర్య



# ప్రభుత్వ భూమిలో ఆక్రమించిన గుడిసెలు తీసేయాలి

## గుడిసెలు వేసుకోమని సర్పంచ్ చెప్పాడు

## తీసేయాలని అగ్రికల్చర్ ఏవో ఒత్తిడి తెస్తున్నాడు

## ఆక్రమిస్తే కేసులు పెడతామన్న పోలీసులు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో పచ్చర్ల భావి సమీపంలో గల రైతు వేదికకు కేటాయించిన భూమిలో కొందరు పేదలు గుడిసెలు వేసుకుని ప్రభుత్వ భూమిని కబ్జా చేయుటను ప్రభుత్వ వ్యవసాయ అధికారి ఏవో అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. పచ్చర్ల భావించిన కొందరు మహిళలు సర్వే నెంబర్ 170లో గుడిసెలు వేసుకోవడానికి స్థానిక సర్పంచ్ కనుసన్నాలలో ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి గుడిసెలు వేశారు. ఇక్కడ గుడిసెలు వేసుకోమని సర్పంచ్ మాకు తెలిపారని పేద మహిళలు బహిరంగానే తెలుపుతున్న ఇప్పటికీ వ్యవసాయ శాఖకు 2020 సంవత్సరంలోనే సర్వే నెంబర్ 17 లు 20 గుంటలు ప్రభుత్వం కేటాయించింది. ఆ 20 గుంటలలో కొంత భాగం కొందరు కబ్జా చేయడానికి సర్పంచ్ అనుమతితో ముందలకి వెళ్ళగా అగ్రికల్చర్ అధికారులు అడ్డుకొని స్థానిక తహసిల్దార్ ఫిర్యాదు చేయడంతో తహసిల్దార్ సర్వేర్ సమక్షంలో భూమి పంచనామ నిర్వహించి పేదలు వేసిన గుడిసెలు అక్రమంగా నే ఉన్నాయని నిర్ధారించి వాటిని తొలగించడానికి పోలీసుల సహకారానికి ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి వచ్చారు గుడిసెలు తొలగించాలని వారితో చర్చలు జరపగా వారు తాము చావనైనా చస్తాం కానీ తీసివేయమని మొండికి వేయడంతో అక్కడ గుడిసెలు వేసుకోమని చెప్పిన పెద్దమనిషి తిరిగి రెండు రోజులలో వారికి సర్ది చెప్పి తొలగించే మార్గం చూస్తామని రెండు రోజుల సమయం కావాలని తెలిపారు. దీనిపై అగ్రికల్చర్ అధికారి ఏవో సరేలే అన్నట్టుగా రెండు రోజుల గడువు అనంతరం వీరు గుడిసెలు తొలగించకపోతే పై అధికారులను సంప్రదించి సరైన మార్గం తీసుకుంటామని తెలిపినట్లు విలేకరులతో కూడా వ్యవసాయ అధికారులు మాట్లాడి వివరణ ఇచ్చారు. అక్రమంగా ఎక్కడ భూకబ్జాలు నిర్వహించే పని చేస్తే వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు.

# అక్రమంగా బెల్ట్ షాపులు నడిపిన వారిపై కఠిన చర్యలు తప్పవు

## ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు

మునుగోడు, మేజర్‌న్యూస్ : అక్రమంగా బెల్ట్ షాపులు నడిపిన వారిపై కఠిన చర్యలు తప్పవు అని ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని చోల్లేడు గ్రామానికి చెందిన మాదాసు యాదయ్య(40) తండ్రి చంద్రయ్య కిరణ షాపు నడుపుతూ అక్రమంగా మద్యం అమ్ముతున్నాడు.విశ్వసనియ సమాచారం మేరకు విషయం తెలుసుకున్న ఎస్సై శుక్రవారం రాత్రి తన సిబ్బంతితో కలిసి ఆ కిరణం షాపు పై దాడులు నిర్వహించి ఆట్టి మద్యాన్ని సీజ్ చేసి కిరణ షాప్ యజమాని పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిర్ణయం మేరకు మండలంలోని ఎవరైనా అక్రమంగా బెల్ట్ షాప్ ల నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

## గుట్టలో మాట్లాడుతున్న డీటీఓ ఘంటా రవీందర్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట వాహన దారులు తప్పని సరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని డీటీఓ ఘంటా రవీందర్ సూచించారు. యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో జరుగుతున్న రోడ్డు భద్రతా వారోత్సవాలల్లో ఆయన పాల్గొన్నారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వేగం కన్నా ప్రాణం విలువైందన్నారు. డిపో మేనేజర్ బి.శ్రీనివాస్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఎం.హుస్సేన్, అసిస్టెంట్ ఇంజనీర్ హనుమానాయక్, యాదగిరిగుట్ట డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల ఘనను కోసం చలో ఢిల్లీ విజయవంతం చేయండి

## నీలా వెంకటేష్ ముదిరాజ్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు దుదుకు లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలి అని బీసీ సంఘం యువజన అధ్యక్షులు నీలా వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. శనివారం ఎల్‌పిటి మార్కెట్‌లో విలేకరుల సమావేశంలో దుదుకు లక్ష్మినారాయణ అధ్యక్షులు ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం ఈ నెల 5వ తేదీన నా విజయవంతం చేయాలి అని అయినా అన్నారు. ఈ వేలేఖర్ల సమావేశంలో బీసీ నాయకులు గుండు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పోలగోని సాయిలు కుటుంబానికి

# ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామంలో గ్రామానికి పోలగోని సాయిలు(70) మృతి చెందారు. ఈ సందర్భంగా వెల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి సహకారంతో వారి తండ్రి ఎడ్ల సుదర్శన్ రెడ్డి, సాయిలు కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి యొక్క కుటుంబానికి ఎల్లవేళలా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వున్న వెంకటేశం, నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి, కర్రె రమేష్, పినికేసి గోపాల్ రెడ్డి, కరకంటి శ్రీశైలం,బుడ్డా బిక్షం, తాటిపాముల లింగస్వామి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పూస బాలకిషన్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని తుమ్మలగుడెం గ్రామానికి చెందిన రాదారపు మల్లేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్ మల్లేష్ మృత దేహాన్ని సందర్శించి మృత దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు పూస బాలమణి బాల నర్సింహ్మా, గ్రామ ఉపసర్పంచ్ గార్దసు సురేష్, నాయకులు పెద్దగోని వెంకటేష్, మందడి గోపాల్ రెడ్డి, మచేందర్ ఉన్నారు.

# రైతులకు పలు సూచనలు చేసిన వ్యవసాయ అధికారి

## పగిడిమర్రి గిరిబాబు

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం పెదకాపర్తి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు గ్రామంలో రైతులు గుత్తా రాఘవరెడ్డి,లవ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డిల వరి పొలాలను సందర్శించి అనంతరం మాట్లాడుతూ పొలాలు ఎండిపోవడానికి రెండు మూడు కారణాలు ఉన్నాయని జింకు లోపం ఉన్నచోట జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు ఒక లీటర్‌కి నీటికి చొప్పున కలిపి స్ప్రే చేయాలి అలాగే ముగిపురుగు వరిలో ఉన్నట్లయితే కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి చేయాలి, వరి ఎదుగుదల సరిగా లేనట్లయితే పాలిఫీడ్ 10 గ్రాములు లేదా 13-0-45 ఐదు గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయవలసిందిగా తెలిపారు అలాగే రైతు సోదరులంతా వరిలో సమస్య ఉన్నట్లయితే రైతు వేదికనులోని ఏఈఓ సలహాలను తీసుకోవాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో కృష్ణకుమారి, మోపిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం

## ఐసిడిఐసి సూపర్వైజర్ చిట్టెమ్మ

దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ మండలంలోని రత్యతండా, శేరిపల్లి గ్రామ పంచాయితీలలో శనివారం దేవరకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బేటి బచావో - బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఐసిడిఎస్ సూపర్వైజర్ చిట్టెమ్మ గ్రామాలలోని తల్లులకు ఆడబిడ్డల యొక్క ప్రాధాన్యతను, అదే విధంగా బాల్య వివాహాల పట్ల అవగాహన కల్పించడంతోపాటు ఆడపిల్లలను ర క్షిద్దాము ఆడపిల్లలను చదివిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

## డిఇఓ భిక్షపతి

నల్లగొండ అర్బన్‌న్యూస్



2024 సంవత్సరం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ నల్లగొండ డిఇఓ బొల్లారం భిక్షపతి చేతుల మీదుగా నల్లగొండ జిల్లా శాఖ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యయులు డిఇఓ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన కొమ్ము శ్రీను జిహెచ్ఎం, ఎం నరసింహ నాయక్ జిహెచ్ఎం, అద్దంకి దేవదాస్ జాతీయ నాయకులు, అద్దంకి బుచ్చి రాములు, రఘుపతి, రాసమల్ల శేఖర్, బడుపుల శ్రావణ్, కైలాస్, పోలే లింగయ్య, మండల ఆంజనేయులు, భిక్షం, పెరిక జగన్నాథ్ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, నల్లగొండ జిల్లా టేబల్ క్యాలెండర్ ఆవిష్కరణకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఆరేకంటి వెంకటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ పరీక్షకు 1657 మంది విద్యార్థులు హాజరు

## 597 మంది విద్యార్థులు గైర్హాజరు

నల్లగొండ అర్బన్‌న్యూస్

జవహర్ నవోదయ చలకుర్తి క్యాంపు లో 6 వతరగతి ప్రవేశానికి నిర్వహించిన పరీక్షకు 1657 మంది విద్యార్థులు హజరైనట్లు విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షం తెలిపారు. పరీక్షకు మొత్తం 2254 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా కేవలం 1657 మంది విద్యార్థులు మాత్రమే హాజరైనట్లు, 597 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయము చలకుర్తి క్యాంపు 6వ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా, సజావుగా జరిగినదని తెలిపారు.

# గ్రామాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

నడిగూడేం,మేజర్‌న్యూస్:గ్రామాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి డిఎఫ్ఓ సతీష్ కుమార్ అన్నారు.నడిగూడేం మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడారు.2024 ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయతీ డెవల్మంట్ కార్యక్రమం కింద చేపట్టాల్సిన అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు.గ్రామాభీవృద్ధి లొ కార్యదర్శులు నిర్లక్ష్యం వహించవద్దన్నారు.ఈసమావేశం లొ తాసిల్దార్ హేమామాలిని,ఎంపిడిఓ సయ్యద్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న ప్రతిష్టా మహోత్సవం ఘనంగా జరుపుకోవాలి

కోదాడ, మేజర్ న్యూస్ : ఈ నెల 22న అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అందరం ఘనంగా వేడుకలు నిర్వహించుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు సాతులూరి హనుమంతరావు కోరారు. పట్టణ వాసులు వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కోరారు.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్య క్షేత్రంలో శనివారం అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హోమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంక రించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామి వారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 27,69,587.

# సాయి బాబా ఆలయంలో సరస్వతి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాటు




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి యాదగిరి గుట్టలో హైదరాబాద్ చెందిన బాలత్రిపురసుందరి అనే మహిళకు వాళ్ల ఇంట్లో ఉన్న అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించినట్టు తెలిపారు. ప్రతిరోజు పూజలు చేస్తుండగా ఒకరోజు అమ్మవారుకి కొబ్బరి నీళ్లతో అమ్మవారికి అభిషేకించగా అమ్మవారి కనుపాపలు లాగా ఏర్పడ్డాయి. ఇలా అని మా గురువుకి చెప్పగా అమ్మవారి విగ్రహానికి శక్తి ఏర్పడిందని గుళ్లో ఉంచాలి. క్రమం తప్పకుండా పూజలు చెయ్యాలి అని తెలిపారు. కొన్ని రోజులు పూజలు చేసి యాదాద్రి ప్రాంతంలో అర్చకుల సాయంతో స్థానిక పాతగుట్ట రోడ్ సాయిబాబా గుడి ఆలయంలో విగ్రహంప్రతిష్టించామని తెలిపారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రతి నెల మూల నక్షత్రంలో సామూహిక కుంకుమార్చనతో పాటు అక్షరాబ్యాసంలు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని యాదాద్రికి వచ్చే భక్తులందరూ కూడా సందర్శించి మీ పిల్లలకి కూడా జ్ఞాన శక్తి కలగాలని తెలిపారు.

### యాదవరాజ్యాధికార సాధన సమితి

# 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన చెవిటి వెంకన్న యాదవ్

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : యాదవ రాజ్యాధికార సాధనాసమితి 2024 క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ దేశం మొత్తం బహుజన రాజ్యాధికారం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో నా జాతి బిడ్డలను బహుజన రాజ్యాధికారంలో ముందు వరుసలో ఉంచాలనే ఉద్దేశ్యంతో బడుగుల నాగార్జున యాదవ్ ఈ యాదవ రాజ్యాధికార సాధన సమితి స్థాపించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉప్పుల నాగమల్లు యాదవ్, వీరబోయిన గంగరాజు యాదవ్ ఉప్పుల రాంబాబు యాదవ్ వీరబోయిన లింగమల్లు యాదవ్ భయ్యా మహేష్ యాదవ్ ఉప్పుల లింగయ్య యాదవ్ గుండాల సందీప్ యాదవ్ వీరబోయిన మధు యాదవ్ జటంగి మధు యాదవ్ మున్న మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల మున్సిపల్ అభివృద్ధి పనుల వివరాలను కోరిన సిపిఐ

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి వివరాలను తెలియజేయాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. చిట్యాల మున్సిపాలిటీలో 2019 నుండి నేటి వరకు జరిగిన అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలని చైతన్యం చేసి వివిధ వార్డుల్లో అపరిశుకృతంగా ఉన్న సమస్యలను పరిష్కారం చేయడానికి మున్సిపల్ కమిషనర్ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు లింగయ్య, పట్టణ నాయకులు దేశ గాని బాలరాజు, మేకల బిక్షం రావుల చిన్న వెంకన్న పాల్గొన్నారు.

# గుండెపురి వెంకటయ్య నివాళులర్పించిన కాటం వెంకన్న

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన గుండెపురి చంద్రయ్య తండ్రి గుండెపురి వెంకటయ్య (90) సంవత్సరాలు అనారోగ్యంతో శనివారం మరణించారు. ఆయన పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించిన మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం. అయన వెంట ఉప సర్పంచ్ నూతి వెంకన్న సత్య శ్రీ, తెలుసూరు సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి, ఓర్సు యాదయ్య, నీలకంఠం నరేష్ సాగర్ల నాగరాజు ఆవుల శీను నూతి తిరుమలేష్, జి.వీరమల్లు, ఏర్పుల వెంకన్న, కురు మురళి, ఇరటి మహేష్, జక్కలి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ లక్ష్మి నారాయణ స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి తన వంతు సహాయంగా ఘట్‌కేసర్ ఎన్‌ఎఫ్‌సీకి చెందిన కొమ్మగోని రమాదేవిమహిపాల్ గౌడ్ 51,116రూపాయలను విరాళంగా శనివారం ఆలయ కమిటి చైర్మన్ రాచమల్ల లక్ష్మీపద్మావతిశ్రీనివాస్‌లుకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ దాతల సహాకారంతో ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.దాతల సహకారం మరువలేనిదని ఆలయ అభివృద్ధి దాతల సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు అశోక్‌కుమార్,డబ్బగారి రాజేశ్వర్,యాదగిరి,కసిరెడ్డి పెద్ద నారాయణ,బురుగుపల్లి నరసింహ సాగర్,మడుపు రాకేష్,జిల్కపల్లి లక్ష్మీనారాయణ,తమ్మలి ఇస్తారి యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ రికార్డులు అప్పగింత పై అధికారులు చొరవ తీసుకోవాలి

### సర్పంచ్ నీలిమా గాంధీ

నడిగూడేం,మేజర్‌న్యూస్:మండలం లోని కరివిరాలగ్రామ పంచాయితీ రికార్డులు అప్పగింత పై అధికారులు చొరవ తీసుకోవాలని సర్పంచ్ నీలిమా గాంధీ కోరారు.శనివారం కరివిరాల లో ఆమె పాత్రికేయులతో మాట్లాడారు.ఇక్కడ పని చేసిన కార్యదర్శి నాగరాజు పాలకీడు మండలానికి బదీలి అయ్యాడని తెలిపారు.కాని గత ఏడాది డిసెంబర్ 29 న ఇంచార్జి తీసుకున్న కార్యదర్శి కి నేటి వరకు రికార్డు అప్పగించలేదని, కార్యాలయం తాళం చెవి కూడా అప్పగించలేదని తెలిపారు.దీంతో పాలన పరమైన ఇబ్బందులు ఎదురౌతున్నాయని తెలిపారు.

**ఎంపిడిఓ వివరణ...** మండలం లో కరివిరాల పంచాయితీ కార్యదర్శిగా పని చేస్తున్న నాగరాజు పాలకీడు కు బదిలీ అయినప్పటికీ కార్యాలయం నుండి బదిలి ఉత్తర్వులు తీసుకోకుండాపాలకీడు మండలం లో చేరకుండా ఇంచార్జీ కార్యదర్శి రత్తయ్య కు భాధ్యతలు అప్పగించమని ఆదేశించినా ఇవ్వలేదని ,ఫోన్లు కూడా స్పదించడం లేదని తెలిపారు.తర్వలో రికార్డులు అప్పగించేందు కు చర్యలు చేపడతామన్నారు.

# ఉమ్మడి జిల్లా ప్రైవేటు కళాశాల యాజమాన్యం సంఘం ప్రదాన కార్యదర్శిగా మధిర మల్లేశం

భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః ఉమ్మడి నల్లగొండ ప్రైవేటు కళాశాల సమావేశం నల్లగొండలో జరిగిన కార్యక్రమములో నూతన కార్యవర్గంలో భువనగిరి పట్టణంలోని శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మధిర మల్లేశంను ఉమ్మడి నల్లగొండ జిల్లాల ప్రైవేటు కళాశాల ప్రదాన కార్యదర్శిగా ఎన్నికైనారు.ఈ సందర్బంగా మధిర మాటలాడుతు తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద భాధ్యతను అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాధంలు తెల్పారు.ఈ సందర్బంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రైవేటు కళాశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని తెల్పారు.సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాడుతానని తెల్పారు.ఈ సందర్బంగా శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు శూభాకాంక్షలు తెల్పారు.

# అర్హులైన వారందరూ భీమా చేసుకోవాలి

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ః మూడు నెలల క్రితం గురజాల గ్రామానికి చెందిన దుబ్బాక సుజాత 49 అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా స్థానిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో అకౌంట్ కలిగి ప్రధాన మంత్రి జీవన జ్యోతీ భీమా చేసుకుని ఉన్నారు. వారికి 2 లక్షల జీవన్ జ్యోతి భీమా చెక్‌ను స్థానిక గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గుర్రాల ప్రవీణ్ శనివారం అబ్దిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమా సధుపాయానిన అందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఒక సంవత్సరనికి 456 రూపాయలు కడితే 4 లక్షల ప్రమాధభీమా ఉంటుందన్నారు. గ్రామీణ బ్యాంక్ యొక్క సదుపాయాలు, రుణ మంజూరు వివరాలు తెలియజేశారు. ఈ కార్కక్రమంలో క్యాషియర్ కోటేశ్వర్ రావు, స్థానిక బిజినెస్ కర్పండెంట్ హమీద్, గ్రామస్తులు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్దులకు దుప్పట్లు పంపిణీ

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ః శాలిగౌరారం మండలంలోని గురజాల గ్రామంలో లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో వృద్దులకు, వితంతువులకు దుప్పట్లను లయన్స్ క్లబ్ జిల్లా జీఎస్‌టీ కోర్డినేటర్ జెల్ల దశరత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 210 దేశాలలో విస్తరించిన లయన్స్ క్లబ్ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిత్యం ఎన్నోసేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్కక్రమంలో క్లబ్ అధ్యక్షులు మారం వేణుకగోపాల్ రెడ్డి, సర్పంచ్ గుండా శ్రీనివాస్, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాస/లు, మాజీ జోనల్ చైర్మన్ ఎర్ర శంబులింగా రెడ్డి, జిల్లా లయన్స్ పెద్దలు తుమ్మలూరి మురళీధర్ రెడ్డి, చెరుపల్లి కృష్ణయ్య, పంచాయితీ కార్యదర్శి మహేష్, మూడ రమేష్, గూని గంగ రాములు తదితరులు పాల్గోన్నారు.

# భువనగిరి ఎంపీపీ నరాల నిర్మాల పై ఎంపీటీసీల అవిశ్వాసం

భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ఃఇటివలనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముందుగానే ఊహించి భువనగిరి ఎంపీపీ నరాల నిర్మాల కాంగ్రెస్‌లో చేరడం జరిగినది.అయినప్పటికి భువనగిరి ఎంపీటీసీలు అందరు కలసి ఎంపీపీ నరాల నిర్మాలపై భువనగిరి రెవిన్యూ డివిజన్ ఆఫీసు కార్యలయంలో అధికారికి ఎంపీపీపై అవిశ్వాసం ప్రకటిస్తు అవిశ్వాసం కోరారు.ఈ సందర్బంగా పలువురు ఎంపీటీసీలు మాటలాడుతు ఎంపీపీ నరాల నిర్మాల అభివృద్ది నిరోధకురాలు అని,మండల పరిషత్ తీర్మానాలకు వ్యతిరేఖంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.అందుకు ఆమేకు తమ మద్దతును ఉపసంహరించుకుంటున్నట్టు తెల్పారు.ఆమేను మండల అధ్యక్ష పదవి నుండి వెంటనే తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమములో ఎంపీటీసీలు ఏనుగు సంజీవ రెడ్డి,ఉడుత శారధ,కంచి లలిత,గునుగుంట్ల కల్పన,బొక్క కొండల్‌రెడ్డి,రాసాల మల్లేష్,సామల వెంకటేశ్,గడ్డమీది చంద్రకళతో పాటు భువనగిరి మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం పాండు పాల్గోన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### – ఖుర్షీద్ పాషా

భువనగిరి(ఆలేరు) మేజర్‌న్యూస్ఃఆలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమావేశానికి ముఖ్య అతిధిగా ఆలేరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఖుర్షీద్ పాషా పాల్గోని మాటలాడుతు జర్నలిస్టులు ఎదుర్కోంటున్న సమస్యలను వివరిస్తు,ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ముఖ్యమంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందజేయాలని కోరారు.అదే విధంగా రైల్వే పాసులు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో ప్రదాన కార్యదర్శి కొరుటూరు ఉపేందర్,ఉపాధ్యాక్షులు మోరిగాడి మహేష్,కూళ్ల సిద్దులు,కోశాదికారి సరిగిరి స్వామి,సహయ కార్యదర్శులు యెలగల కుమారస్వామి, పోతగంటి సంపత్,సభ్యులు మాధవరెడ్డి,సామల సిద్దులు,చింతకింద వెంకటేశ్,జహంగీర్,ఎర్రోజు రాజు,బోడ శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

### శ్రీ ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్

# తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్‌కు గౌరవ డాక్టరేట్

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : భవిష్యత్ తరాల కోసం ఆరాటపడే మనస్తత్వం ఉన్న శ్రీ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ చేసిన అనేక ప్రజాసేవా కార్యక్రమాలను గుర్తించి శనివారం బేగంపేట మారి గోల్డ్ హోటల్ లో న్యూ మాంక్స్ కుంగ్ ఫు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కౌన్సిల్ జనరల్ ఆఫ్ టర్కియల్మాన్ ఓర్హాన్ ఓఖాన్ చేతుల మీదుగా "యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్శిటీ వారు తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది.

# 29న పాఠశాల ఎస్ఎంసి ఎలక్షన్లు

### ఎంఈఓ నకిరేకంటి రవి

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని 52 పాఠశాలల్లో ఈనెల 29వ తారీఖున ఎలక్షన్లు నిర్వహిస్తున్నట్టు మండల విద్యాధికారి నకిరేకంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలు 40, ప్రాథమికోన్నత పాఠశాలలు 4, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 8, కేజీబీవీ 1, ఆదర్శ పాఠశాల 1 మొత్తం 52 పాఠశాలలో ఎలక్షన్లకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈనెల 29న ఎలక్షన్ నిర్వహిస్తున్నట్లు 23 వ తారీఖున అభ్యంతరాల స్వీకరణ తుది గడువుగా తెలిపారు. చేతులు ఎత్తే పద్ధతి ద్వారా ప్రతి తరగతి నుండి ముగ్గురిని ఎన్నుకుంటారు ఈ ఎన్నుకున్న అన్ని తరగతుల నుండి చైర్మన్‌ని వైస్ చైర్మన్ ని ఎన్నుకుంటారని. ఈ ఎన్నికల నిర్వహణకు తప్పనిసరిగా 50% కోరం హాజరు అయితేనే ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.

# తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్(టిఆర్టిఎఫ్) నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ను మండలంలోని అన్నారం గ్రామ జెడ్పి పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ రామారావు, ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గులాం జహంగీర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.అనిత, ఆర్ సత్యనారాయణ, రజియా, సుల్తాన్, ఎస్ కవిత, శ్రీనివాస్, శ్రీనివాస్, షబానా తదితరులు పాల్గొన్నారు.

### అయోధ్యలో 22న శ్రీ బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా

# చౌటుప్పల్ దేవాలయాలలో స్వచ్ఛ శుద్ధి కార్యక్రమాలు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : అయోధ్య లోని నూతన శ్రీరామ మందిరంలో ఈనెల 22న శ్రీ బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి, శ్రీ సీతారామచంద్ర దేవాలయాలలో శనివారం భాజపా నాయకులు స్వచ్ఛ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 22న భక్తులందరూ తమ గృహాలను శుభ్రపరచుకొని దీపాలు వెలిగించి పండగలా జరుపుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు ఉడుగు వెంకటేశం గౌడ్, మండల ఇన్చార్జి గుజ్జుల సురేందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమణ గోని శంకర్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం కమిటీ అధ్యక్షులు గోశిక నరసింహ, ప్రధాన కార్యదర్శి గోశిక భావన ఋషి, ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, దాసోజు భిక్షమాచారి, కాసుల వెంకటేశం, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గోశిక పురుషోత్తం, బడుగు కృష్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభంను కలసిన భువనగిరి మున్సిపాల్

### పరిదిలోని 32వ వార్డు ప్రజలు

భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ః భువనగిరి మున్సిపాల్ పరిదిలోని 32వ వార్డులో ఇండ్ల ప్రక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫారంతో తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని 32వ వార్డు కాంగ్రేస్ అధ్యక్షులు నరాల జంగయ్యతో కలసి పలువురు నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని కలసి వినతి పత్రంను ఇవ్వగా వెంటనే ఎమ్మెల్యే సానుకులంగా స్పందించి,వెంటనే విద్యుత్ అధికారులతో ఫోన్‌లో మాటలాడి,సమస్యను పరిష్కరించాలని కోరారు.పట్టణంలో ఉన్న ప్రజల మధ్య ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫారంలను తీసివేయాలని అధికారులకు తెల్పారు.ఈ కార్యక్రమములో మైనార్టీ నాయకులు మునీర్ బాబు,తదితర కాంగ్రేస్ నాయకులు పాల్గోన్నారు.

# గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక గురించి సమావేశం

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రానున్న ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రణాళిక తయారు చేయుటకు అధికారులతో శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈవో సురేష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక మరియు బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక సంబంధించి ప్రణాళికలు తయారు చేయుట గురించి వివరించారు. మండలంలో అన్ని శాఖల అధికారులు, కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమములో తహసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి, ఎంపిడిఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ దొడ్డి నరేష్, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కోర్టు స్టేతో నిలిచి పోయిన నడిగూడేం పిఏసిఎస్ అవిస్వాసం

నడిగూడేం,మేజర్‌న్యూస్:నడిగూడేం పిఏసిఎస్ ఛైర్మన పై డైరక్టర్లు పెట్టిన అవిస్వాస తీర్మానం కోర్టు స్టే తో నిళిచి పోయినట్లు జిల్లా కోఆపరేటీవ్ అధికారి నామా శ్రీధర్ తెలిపారు. గత నెల 29న మైజార్టీ డైరక్టర్ ల పిర్యాదు మేరకు ఈ నెల20 న అవిస్వాసం తేదీ ఖరారు చేసామని ఛైర్మన్ పుట్ట రమేష్ న్యాయ స్థానాన్ని ఆశ్రయించి స్టే పొందారని కోర్టు ఉత్తర్వుల మేరకు అవిస్వాస తీర్మానం నిలిపి వేసామని తెలిపారు.

# తెలుగు ఓనమాలు, ఆంగ్లం ఎబిసిడిలు రాయించిన పాశం

భువనగిరిరూరల్ మేజర్‌న్యూస్ః అంగన్‌వాఢీ బడిలోని చిన్నారులకు సులబతరంగా ,త్వరగా నేర్చుకునే విధంగా అలవరుచుకుంటారని గ్రహించిన మండల పరిదిలోని కునూర్ గ్రామములోని అంగన్ వాఢీ బడిలో గ్రామ బీఆర్ఎస్ శాఖ అధ్యక్షులు పాశం మహేష్ పెయింట్‌తో రాయించడం జరిగినది. ఈ సందర్బంగా పాశం మహేష్ మాటలాడుతు చిన్నారులను దృష్టిలో ఉంచుకుని తన సొంత నిధులతో రాయించడం జరిగినదని తెల్పారు.

# ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవు

## - ఆర్డిఓ జగన్నాధ రావు - కోట్లు విలువ చేసే భూమిని కబ్జా చేసిన కబ్జాదారులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి - సుర్కంటి వెంకటరెడ్డి



వివరాలు తెలియజేస్తున్న ఆర్డీవో జగన్నాధ రావు



సర్వే నిర్వహిస్తున్న అధికారులు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 113, 114లో ఉన్న ప్రభుత్వ భూములను కాపాడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుర్కంటి వెంకటరెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ నాయకులు తొర్పునూరి రవి గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం ఆర్డీవో జగన్నాథరావు సమక్షంలో జిల్లా సర్వేయర్ వెంకటయ్య, సర్వే చేశారు. దీనికిగాను గత 20 రోజుల క్రితమే ప్రభుత్వ భూములలో హద్దురాల్లను పొందు పరిచి అట్టి సర్వే నెంబర్ల పక్క ఉన్న పట్టాదారులకు సర్వేలో పాల్గొనాలని అధికారులు నోటీసులు పంపించారు సర్వే నిర్వహించిన అధికారులు ప్రభుత్వ భూమికి సంబంధించిన హద్దురాళ్ళను నాటారు. ఈ సర్వే కార్యక్రమంలో మండల సర్వేయర్ మురళి ఆర్ఐ సుధాకర్, ఫిర్యాదుదారులు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో జగన్నాథరావు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాల కోసం ప్రభుత్వ భూములను రక్షించాలని మున్సిపాలిటీ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములను సర్వే చేసి బౌండరీలను నాటాలని తెలిపారు. 20 రోజుల క్రితం 113,114 సర్వే నెంబర్‌లో హద్దులను గుర్తించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వ భూములకు చుట్టుపక్కల ఉన్న పలు సర్వే నెంబర్ల పట్టాదారు రైతులకు సమాచారం అందించడం జరిగిందన్నారు. దీనికిగాను జిల్లా సర్వేయర్ వెంకటయ్య అధ్వర్యంలో 113లో సర్వే జరిగిందని పలుచోట్ల ప్రభుత్వ భూమి ఆక్రమణ గుర్తు అయినట్టుగా గుర్తించామని వెంటనే కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని అందులో అక్రమ నిర్మాణాలు చేపట్టిన నిర్మాణాలను వెంటనే తొలగిస్తామని అన్నారు. సోమవారం 114 సర్వే నెంబర్ పై సర్వే జరిపి మొత్తం ప్రభుత్వ భూమి ఎంత ఖాళీగా ఉందో ఎంత కబ్జాకు గురి అయ్యిందో అనే విషయం స్పష్టంగా తెలుస్తుందని అన్నారు. ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని, భూకబ్జా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి అటువంటి నిర్మాణాలను ఉంచి వేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భూమిని మున్సిపల్ ప్రజలకు, ప్రభుత్వ కార్యాలయాలకు వినియోగించుకుంటామని తెలిపారు. 20 సంవత్సరాల క్రితం 113 సర్వే నెంబర్లో నిరుపేదలకు 100 గజాల ప్లాట్లను ప్రభుత్వం అందించారు. కానీ వారు కట్టడాలు జరపలేదు దిని మూలంగానే చుట్టుపక్కల రైతులు ప్రభుత్వ భూములపై కబ్జాలకు పాల్పడుతున్నారని, సర్వే పూర్తయిన తర్వాత లబ్ధిదారులను పిలిపించి నిర్మాణాలు చేపట్టాలని తెలుపుతామని నిర్మాణాలు చేపట్టకపోతే అట్టి లబ్ధిదారులకు ఇచ్చిన స్థలాలను క్యాన్సల్ చేస్తామని తెలియజేశారు. ఫిర్యాదుదారులు సుర్కంటి వెంకటరెడ్డి, తొర్పునూరి రవి గౌడ్ మాట్లాడుతూ 113,114లో గల ప్రభుత్వ భూమికి సంబంధించి సర్వే నిర్వహించినందుకు ఆర్డీవో జగన్నాథరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. హద్దు లోపల కబ్జాకు గురి అయిన ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ కార్యకలాపాలకు ఉపయోగించేలా చూడాలని అధికారులను కోరారు. తక్షణమే కబ్జాదారులు ఆక్రమించిన స్థలాన్ని స్వాధీనపరుచుకోవాలని నిర్మాణాలను కూల్చివేయాలని అధికారులకు తెలిపారు. ఇట్టి సర్వేలో అధికారులు 30 గుంటల భూమి కబ్జాకు గురి అయ్యిందని నిర్ధారించారని. ఇంకా ఒక ఎకరం భూమి వెలికి కబ్జాదారుల కబంధహస్తాలలోనే ఉందని అది కూడా వెలికి తీయాల్సిన అవసరం అధికారులకు ఉందని సూచించారు. కోట్ల రూపాయల విలువ చేసే భూమిని ప్రభుత్వ అధికారులు కాపాడాలని అట్టి భూమిని నిరుపేద కుటుంబాలకు లేదా ప్రభుత్వ కార్యాలయాలకు వినియోగించాలని సూచించారు.

# కాంగ్రేస్ ఎస్సీ సెల్ విభాగం వైస్ చైర్మన్‌గా తౌర్రి నరేష్ నియామకం



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రేస్ నాయకులు తౌర్రి నరేష్‌ను భువనగిరి జిల్లా కాంగ్రేస్ ఎస్సీ సెల్ విభాగం వైస్ చైర్మన్ గా జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఉత్తర్వులను అందజేసారు. ఈ సందర్భంగా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ మాటలాడుతు గత 20 సంవత్సరాల నుండి కాంగ్రేస్ పార్టీ బలోపేతంనకు కృషి చేసిన సందర్భంగా అదిష్టానం గుర్తించి ఈ పదవిని ఇచ్చినట్టు తెల్పారు. అనంతరం తౌర్రి నరేష్ మాటలాడుతు తనకు ఇంత మంచి పదవిని ఇచ్చి గౌరవించినందుకు అందరికి కృత్ఙతలు తెల్పారు. మరి ముఖ్యమంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు నాగరి ప్రీతంకు, జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్‌కు, ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెల్పారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ అభ్యర్దుల గెలు కోసం అందరిని కలుపుకుని కృషి చేస్తానని తెల్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకుపోతానని తెల్పారు. ఈ కార్యక్రమములో పిసిసి నాయకులు ఏగూరి ఉదయ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోకల యాదగిరి, తదితరులు పాల్గోన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించడం గర్వకారణం

## స్త్రీశిశు సంక్షేమ స్థాయి సంఘం జిల్లా చైర్మన్ గోళి ప్రణీతపింగల్ రెడ్డి




బీబీనగర్, మేజర్, న్యూస్ః మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందు వరుసలో నిలబడటం ఎంతో గర్వకారణమని స్త్రీశిశు సంక్షేమ స్థాయి సంఘం జిల్లా చైర్మన్, జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి అన్నారు. జాతియ బాలిక దినోత్సవం సందర్భంగా శనివారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మిషన్ శక్తి జిల్లా మహిళ సాధికారిత ఆధ్వర్యంలో సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మిశ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పిటీసీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే మహిళ సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. సమాజంలో బాలిక, బాలుర నిష్పత్తి చాల తక్కువ ఉందని పెర్కొన్నారు. అదేవిధంగా ఆడపిల్లలపై జరుగుతున్న బృణహత్యలను నిర్ములించాలని సూచించారు. మహిళలను వివిధ అంశాలపై చైతన్యపరిచి సమాజంలో ఎదురవుతున్న సమస్యలపై స్పందించేందుకు ముందుకు రావాలన్నారు. సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మిశ్రీనివాస్ మాట్లాడుతూ ఆడపిల్లలు సమాజానికి మణిహారం అని ఆడపిల్లలకు రక్షణ కల్పిచడానికి ప్రతీ ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఆడపిల్లలకు స్వేచ్చ వాతావరణాన్ని అందించి, వారి అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన తర్వతనే వివాహం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండి దస్తగిరి, వార్డు సభ్యులు రొడ్డ యమున, సామల వేణు, టంటం రఘు, పొట్ట అంజి, నాయకులు ఎలుగల నరేందర్, రొడ్డ శ్రీను, కార్యదర్శి ఇంద్రసేన రెడ్డి, అంగన్వాడి టీచర్లు, ఆవావర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కలుషిత నీటిని విడుదల చేస్తున్న మిల్లులపై చర్యలు చేపట్టాలి

## మాముళ్ళ మత్తులో మునిగిన అ'దికారులు.

## గ్రామస్తులందరం కలిసి ఉద్యమిస్తాం

## నర్సయ్యగూడెం రైతుల హెచ్చరిక

నేరేడుచర్ల, మేజర్ న్యూస్ : కలుషిత నీటిని విడుదల చేస్తున్న నేరేడుచర్ల మున్సిపాలిటీ పరి'దిలోగల రైస్‌మిల్లులపై కఠిన చర్యలు తీసుకొవాలని నర్సయ్యగూడెం రైతులు అన్నారు. శనివారం నేరేడుచర్ల తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ నర్సయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాన్‌పహడ్ రోడ్డు వైపు గల రైస్‌మిల్లుల నుండి విడుదల చేస్తున్న నీరు వల్ల దోమలు, ఈగలు, వరహాలతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో ఆనీటిని నర్సయ్యగూడెం చెరువు లోకి ప్రవేశించడంతో నీరు కలుషితమై సాగు పంటలు, భూగర్భ జలాలకు నీటిని సేవిస్తున్న మూగ జీవాలకు ఇలా పలు రకాల వ్యాదులు సంభవిస్తున్నా యని, ఈ ప్రాంతంలో నిత్యం వ్యవసాయం సాగులో మమేకమై ఉండే రైతులకు, మూగ జీవాలకు అనేక రకాల చర్మవ్యాదులు అంటుకుంటు న్నాయని, ఈ కలుషిత నీటిని వేరే మార్గం ద్వారా చెరువులోకి వెళ్ళకుండా బయటికి పంపిచాలని మిల్లర్లను ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వారు అ'దికారులే మమ్ములను ఏమి చేయలేకపొతున్నారు. మీరు ఎమిచేయగలరని బదుల్విడం కోసమెరుపు. మాముళ్ళ మత్తులో మునిగిన అ'దికారులు ఇప్పటికైనా మేలుకొని ఈ సమస్యను పరిష్కరించకుండా ఇలానే కొనసాగిస్తే గ్రామస్తులందరూ కలిసి ఉద్యమించాల్సి వస్తుందని మిల్లర్లను హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో కొప్పు రామకష్ణ, కుంటిగొర్ల నారాయణ, కంపసాటి అంజయ్య, కాలువ సైదులు, కొప్పు సోమేశ్వర్, పాల్గొన్నారు.

# రహదారి భద్రత ప్రతి ఒక్కరి భాధ్యత

## ఆర్టీఓ రాచకొండ బాబు



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : రహదారి భద్రత ప్రతి ఒక్కరి భాధ్యత అని ఆర్టీఓ రాచకొండ బాబు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా స్థానిక ఆర్టీఏ ఆఫీస్‌లో కానిస్టేబుళ్ళు, విద్యార్థులు, డ్రైవర్లు, వాహనదారులతో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేశారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

# హోటళ్ల పై ఫిర్యాదు

మోత్కూర్, మేజర్‌న్యూస్ః మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న హోటళ్ల యజమానులపై చర్యలు తీసుకోవాలని డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గుమిడెల్లి పరుశురాములు మాట్లాడుతూ హోటల్ యజమానులు ఎలాంటి పరిశుభ్రత పాటించడం లేదని, వినియోగదారుడికి ఎలాంటి బిల్స్ ఇవ్వడం లేదని, వారు వాడే ఆహార పదార్థాలు పిండి, వంట నూనె నాణ్యతగా ఉండటం లేదని, తినే ప్లేట్స్ శుభ్రంగా కడగడం లేదని వాపోయారు. హోటర్ మాస్టర్‌లు వంట చేసే సమయంలో వారు పాటించవలసిన జాగ్రత్తలు, నిర్వహణ చాలా దారుణంగా ఉన్నదని ఆరోపించారు. హోటర్ గదులు శుభ్రంగా లేవని, ఈ హోటల్లో పదార్థాలు తిన్న న వినియోగదారుడు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఢిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ఉపాధ్యక్షుడు ఎర్రవెల్లి నాగేష్, కమిటీ సభ్యులు శివరాత్రి మత్స్యగిరి, ఇటికాల నరేష్, గుగ్గిళ్ల కృష్ణ, మంద్రి కమల్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన పగడాల సైదులు

తిరుమలగిరి సాగర్, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి గ్రామానికి చెందిన మునగాల జానకిరాములు మరణ విషయము తెలుసుకున్న పగడాల సైదులు జానకి రాములు పార్థివ దేహాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అంతిమ దహన సంస్కారాల నిమిత్తం(10,000) పదివేల రూపాయలను మృతుడి తల్లి మునగాల సౌభాగ్యమ్మకు ఆయన ఆర్థిక సహాయం చేశారు. గ్రామంలో ఏ ఆపద వచ్చిన తన వంతుగా సహాయం చేస్తూ తిరుమలగిరి గ్రామ ప్రజలకు భరోసా కల్పిస్తున్నందుకు గ్రామ ప్రజలు ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల సత్యనారాయణ, గుంటోజు వాసుదేవా చారి, బుయ్య సైదులు, ఒబులునేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనగల్ పోలీస్ స్టేసన్ తనిఖీ చేసిన డిఎస్పి శ్రీధర్ రెడ్డి

కనగల్, మేజర్‌న్యూస్ : కనగల్ పోలీస్ స్టేషన్ శనివారం నల్లగొండ డిఎస్పీ ఎం శ్రీధర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించి క్రైమ్ సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల పాత్ర కీలకమన్నారు. పోలీసులు ప్రజల మధ్య శాంతి ఒప్పందాలతో క్రైమ్ రేటును తగ్గించాలన్నారు. మైత్రి సంఘాలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు సిఐ వెంకటయ్య, కనగల ఎస్సై రామకృష్ణ, సిబ్బంది సురేష్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డు పరిస్థితి

తిప్పర్తి, మేజర్‌న్యూస్ : దేశ ఆర్థిక వ్యవస్థ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. కార్పొరేట్లకు ఉద్దీపన వంటి ప్యాకేజీలు ప్రకటించినా ఇప్పట్లో ఎగబాకే సూచనలు కనిపించడం లేదు. రెండురోజులకత్రం వెల్లడైన అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నివేదికలో భారత్ ఆర్థిక వ్యవస్థ తాము ఊహించిన దానికంటే ఎక్కువగా మందగించిందని తేల్చింది. తాజాగా భారతీయ రిజర్వు బ్యాంక్(ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కూడా ఆర్థిక సంక్షోభం ఇంతగా దిగజారుతుందని తాను అనుకోలేదని అన్నారు. అంటే సంక్షోభ తీవ్రత ఎంత ఆందోళనగా ఉందన్నది తెలుస్తోంది. ఇక ఈ పరిస్థితిని చక్కదిద్దడం తనవల్ల కాదన్న అభిప్రాయానికి దాస్ వచ్చేశారు. వాస్తవానికి వృాఎద్ధిరేటు ఐదు శాతానికి పడిపోవడం ఆశ్చర్యంగా ఉందని శక్తికాంతదాస్ నోటివెంట అలాంటి మాటలు రావడాన్ని బీజేపీ పెద్దలు ఊహించి ఉండరు. ఎందుకంటే ఏరికోరి శక్తికాంతదాస్‌ను ఆర్‌బీఐ గవర్నర్‌గా ప్రధాని మోడీ తెచ్చిపెట్టుకున్నారు. ఇప్పుడు ఆయన కూడా చేతులెత్తేయడం గమనార్హం. సంక్షోభాన్ని గట్టెక్కిస్తారని ఆశించిన బీజేపీ నేతలకు ఆర్‌బీఐ గవర్నర్ వ్యాఖ్యలు రుచించకపోయి ఉండొచ్చు. ఎంతోకొంత పడిపోతుందని అంచనా వేశాం తప్ప ఇంత తక్కువగా ఉంటుందని అనుకోలేదని వృాఎద్ధిరేటును చూసి ఆయన ఆశ్చర్యపోవడంలో వింతేమీ లేదు. కేంద్రంలోని కార్పొరేట్ వింగ్‌లో ఆర్థిక సెక్రటరీగా గుర్తింపు తెచ్చుకున్న శక్తికాంతదాస్‌కు ఆర్థిక పరిస్థితి గురించి ముందుగానే అంచనా లేదనుకోవడం అమాయకత్వమే అవుతుంది. ఆయన మోడీకి నమ్మినబంటు. ప్రస్తుత పరిస్థితుల్లో మందగమనాన్ని అంచనా వేసి చెప్పడం కష్టమేనని చెప్పిన గవర్నర్.. రెండో త్రైమాసికంలో వృాఎద్ధి మరింత కుంగిపోయే అవకాశం ఉందని చెప్పకనే చెప్పారు. అయితే, ఉద్దీపన చర్యలతో దేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగంగా వుంజుకుంటుందన్న ఆశ ఆయనకు ఏ కోశానా లేదు. పొమ్మనలేక పొగపెట్టినట్టుగా రఘురామ్‌రాజన్‌ను, ఉర్జిత్‌పటేల్‌ను తప్పుకునేలా చేసిన మోడీ సర్కార్ శక్తికాంతదాస్‌ను అలా సాగనంపుతారని అనుకోలేం.

కార్పొరేట్ అనుకూల నిర్ణయాలే ప్రస్తుత ఈ పరిస్థితికి కారణం. నోట్లరద్దు, జీఎస్టీలు ఆర్థికరంగాన్ని మరింత ఆందోళనలోకి నెట్టేసాయి. ఈ విధానాలు చిన్న వ్యాపారులు, అసంఘటిత రంగాలను కుప్పకూల్చాయి.. కనీస వేతన చట్టం అమలుగాక పోవడం, ఉపాధి తగ్గడం, ఉద్యోగాలు పోవడం జరుగుతున్నాయి. కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రుణాలివ్వడం వల్ల బ్యాంకులు దివాళా తీశాయి. ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, ఎయిర్ ఇండియాలను అమ్మకానికి పెట్టింది. అందులో భాగంగానే భారత్ పెట్రోలియం సంస్థను అమ్మేయడానికి రేటు కూడా ఖరారు చేసింది. ఆఖరుకు రక్షణ సంస్థలనూ ప్రయివేటీకరించేందుకు సిద్ధమైంది. బొగ్గులోనూ విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. ప్రస్తుత సంక్షోభానికీ, ప్రజల మధ్య అసమానతలు పెరగడానికీ ప్రధాన కారణం ప్రభుత్వరంగాన్ని విస్మరించి ప్రయివేటు పెట్టుబడులకు అనుమతించడమేనన్నది అనుభవం చెవుతున్న సత్యం.

వృాఎద్ధి రేటు ఐదుశాతంగా పడిపోయిందని కేంద్రప్రభుత్వం గతనెలలోనే ప్రకటించింది. అయితే, మందగమన పరిస్థితులు పోయి ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు కోలుకుంటుందన్న దానికి శక్తికాంతదాస్ వద్ద స్పష్టమైన సమాధానం లేదు. సర్కారు సరైన చర్యలు తీసుకుంటే పరిస్థితులు చక్కబడొచ్చంటున్న ఆర్‌బీఐ గవర్నర్ ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలు మంచివేనని చెప్పేందుకు వెనుకాడుతున్నారు. రిజర్వు బ్యాంకు నుంచి అందుకున్న లక్షన్నరకోట్లకు పైగా సొమ్ములో బ్యాంకులకు రూ. 70వేలకోట్లను కేంద్రం కేటాయించింది.

సూర్య



# ఫిబ్రవరి 5-6 తేదీలలో బీసీ బిల్లు పెట్టాలని చలో ఢిల్లీ

## పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలి

*నల్లగొండ జిల్లా బ్యూరో*



జనగణనలో కుల గణన చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్ర బడ్జెటులో బీసీల అభివృద్ధికి 2 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5,6వ తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నామని తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం అధ్యక్షులు నీల వెంకటేష్ ముదిరాజ్ తెలిపారు. శనివారం నల్లగొండ లో జిల్లా మీటింగ్ జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ చలో ఢిల్లీ ఆందోళన కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాది మంది బీసీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ప్రతి బీసీ ఈ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. పార్లమెంట్ లో బీసీ బిల్లు ఏర్పాటు చేయాలని గత 30 సంవత్సరాలుగా ఢిల్లీ పార్లమెంట్ వద్ద 102 సార్లు ధర్నాలు జరిపామని, 66 సార్లు ప్రధాన మంత్రులను కలిసి చర్చలు జరిపామని, వందలాది పార్లమెంట్ సభ్యులను, ప్రతిపక్ష పార్టీలను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి 18 డిమాండ్లు సమర్పించగా రెండు డిమాండ్లను అంగీకరించారని తెలిపారు. జాతీయ బీసీ కమీషన్ కు రాజ్యాంగ బద్ధమైన హోదా, కేంద్ర ఓబీసీ రిజర్వేషన్లను గ్రూపులుగా వర్గీకరించడానికి అంగీకరించారన్నారు. ఇంకా అంగీకరించిన 4 డిమాండ్లలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, కేంద్ర బడ్జెట్ బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్ పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంట్ డిమాండ్ పరిష్కారం కాలేదన్నారు. ప్రతి బీసీ కుటుంబానికి 10 లక్షల సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ బీసీ కులగణన పార్లమెంట్ లో బీసీ బిల్లు పెడతామని ప్రకటిస్తుందో ఆ పార్టీకే బీసీలు మద్దతు ఇస్తారని తెలిపారు. 76 సంవత్సరాలుగా కేంద్ర పాలకులు బీసీలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు కల్పించకుండా అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో 56 శాతం జనాభా గల బీసీలకు రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగ రంగంలో 9 శాతం పారిశ్రామిక రంగంలో 1 శాతం ప్రవేటు రంగంలోని ఉద్యోగాలలో 27 శాతం నుండి 56 శాతం కు పెంచాలన్నారు. ఈ సమావేశాని జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు దుడుకు లక్ష్మి నారాయణ అధ్యక్షత వహించగా, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సింగం లక్ష్మి, కార్యదర్శి బక్కతట్ల వెంకన్న యాదవ్, ఖమ్మంపాటి దుర్గ కీర్తి, శ్రీనివాస్, పగిళ్ల కృష్ణ, పున్న వే రేశం తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు డొనేషన్ చేసిన వారిని అభినందించిన సీఐ

## సిఐ రాఘవేంద్ర రెడ్డి




కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి పట్టణంలో నల్గొండ రోడ్డులో బైపాస్ వద్ద రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయండానికి ఎస్వి ఫుడ్ కోర్ట్ నిర్వాహకుడు అరవింద్ 16 వేల రూపాయలు డొనేషన్ చేసి సహకరించినందుకు వారిని కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ తరపున, కొండమల్లేపల్లి పట్టణ ప్రజల తరపున కొండమల్లేపల్లి సిఐ రాఘవేందర్ రెడ్డి, ఎస్ఐ వీరబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నేడు ఎమ్మెల్యే పర్యటన



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం వెంకటంపేట గ్రామంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేపట్టనున్నట్లు సర్పంచ్ కాగితి జితేందర్ రెడ్డి తెలిపారు.

# కేంద్రమంత్రికి ఘన స్వాగతం పలికిన బిజెపి నేతలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించేందుకు శనివారం కేంద్ర మంత్రి రాజ్ కుమార్ సింగ్ యాదగిరిగుట్టకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారు. రచ్చా శ్రీనివాస్, రాఘవుల నరేందర్, భువనగిరి శ్యామ్, బెలిదె అశోక్, రంగ సత్యం, జి. జవహర్, నంగునూరి బాలరాజు, తాళ్ల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి మున్సిపాల్ చైర్మన్, వైస్ చైర్మన్ తమ పదవులకు రాజీనామా



భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో జరిగిన శాసన సభ ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ గెలుపొందిన సందర్భంగా యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాల్ పాలక వర్గంలోని బీఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రతి పక్ష పార్టీ కౌన్సిలర్లతో కుమ్మక్కై జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాణం పెట్టాలని కోరడంతో,బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపాల్ చౌర్మన్ అంజనేయులు,వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య శనివారం తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్టు తెల్పారు.రాజీనామా కాపీలను అధికారికి అందజేసారు. ఈ కార్యక్రమములో భువనగిరి పట్టణ బీఆర్ఎస్ అద్యక్షులు ఆబోతుల కిరణ్ కుమార్,కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి,17వ వార్డు బీఆర్ఎస్ నాయకులు చెన్న మహేష్ పాల్గోన్నారు.

# బెల్లం కృష్ణయ్యకు నివాళులర్పించిన కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు చెందిన బెల్లం కృష్ణయ్య శుక్రవారం నాడు అనారోగ్యంతో మరణించడం జరిగింది. అయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సిలువెరు మౌనిక శేఖర్, కాంగ్రెస్ నాయకులు సాగర్ల గోవర్ధన్ జిట్టా చంద్రకాంత్ బొబ్బలి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కే.వి.కే- గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్‌కి "ఏరువాక ఫౌండేషన్ - వ్యవసాయ వార్షిక అవార్డు-2023" ప్రధానోత్సవం




గరిడేపల్లి, మేజర్‌న్యూస్ః వ్యవసాయ రంగంలో కృషిని గుర్తించి, తదుపరి ప్రయాత్నాలను పేరేపించడానికి, ఏరువాక ఫౌండేషన్ వివిధ విభాగాలలో ప్రతిష్టాత్మకమైన ఏరువాక వ్యవసాయ వార్షిక అవార్డులను ఏర్పాటు చేసింది. ప్రతి సంవత్సరం ఇరు తెలుగు రాష్ట్రాలలో వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తున్న వ్యవసాయ కళాశాలలు, వాటి అనుబంధ విభాగాలలో, వ్యవసాయ కంపెనీలు, కే.వి.కే లలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, విద్యార్థులు,పాత్రికేయులు, అగ్రి యాప్స్, సామాజిక మాధ్యమాల నిర్వాహకుల, సృజనాత్మక రైతుల యొక్క విషిష్టమైన సేవలను ఏరువాక ఫౌండేషన్ గుర్తించి ఈ అవార్డులను అందిస్తుంది. వ్యవసాయ, అనుబంధ రంగాలలో విశేష ప్రతిభ కనపరచిన శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, విస్తరణ విభాగంలో అధికారులను అవార్డులతో ప్రతి సంవత్సరం ఘనంగా సత్కరిస్తుంది. ఈ కార్యక్రమం 2024 జనవరి 20 వ తేదీన, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్స్ మల్లారెడ్డి యూనివ ర్సిటీ మైసమ్మగుడా, దూలపల్లి, హైదరాబాద్ నందు జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయులు పద్మశ్రీ చింతల వెంకట్ రెడ్డి, ఏరువాక ఫౌండేషన్ ఫౌండర్ గారా రాఘవరావు చేతుల మీదుగా కే.వి.కే గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త ఎ. కిరణ్, ఏరువాక ఫౌండేషన్ వ్యవసాయ వార్షిక అవార్డులు-2023 ఉత్తమ శాస్త్రవేత్తల విభాగంలో అందుకున్నట్లు తెలియజేశారు. ఇవి శాస్త్రవేత్తలకు, రైతులకు, విస్తరణ విభాగంలో సేవలు అందించిన అదికారులకు వారి అభ్యున్నతికి కృషి చేసిన వారికి ఇచ్చే గొప్ప గౌరవమన్నారు. 9 మంది ఉత్తమ రైతులకు, వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు విశేష కృషి చేసిన 13 మంది శాస్త్రవేత్తలు, 3 మంది ఉత్తమ మిద్దతోట పెంపకదారులకి, ఉత్తమ వ్యవసాయ పాత్రికేయుడు(విలేకరి), ఉత్తమ "ఎఫ్‌పిఓ", ఉత్తమ సృజనాత్మక ఆలోచన (స్టూడెంట్స్) విభాగములో ఏరువాక ఫౌండేషన్ వ్యవసాయ వార్షిక అవార్డు-2023 అందించారు. ఈ అవార్డు అందుకోవడంలో భాద్యత పెరిగిందని ఇంకా ఎక్కువ మొత్తంలో రైతులకి వ్యవసాయ శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌ॥ పద్మశ్రీ చింతల వెంకట్‌రెడ్డి, ఆర్గానిక్ ఫార్మర్, ఇంటర్నేషనల్ ప్లానెట్ అవార్డు గ్రహీత గౌరవ అతిథులు, ప్రత్యేక అతిథులు, డా॥ వి.ఎస్.కె రెడ్డి వైస్ చాన్సలర్, మల్లారెడ్డి యూనివర్సిటీ, డా॥ ఎ. రాజారెడ్డి డీన్, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్, మల్లారెడ్డి యూనివర్సిటీ, శ్రీ సి. హెచ్, సుధాకర్ రావు, చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

*నల్లగొండ జిల్లా బ్యూరో*

జనవరి 26 న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలోని గణ తంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ)జే. శ్రీనివాస్ తో కలిసి అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 26న జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల కొరకు ముందుగానే ఆయా శాఖల అధికారులు సమీక్షించుకొని ఏర్పాట్లు చేయాలని అన్నారు. సీటింగ్ వేదిక ఏర్పాట్లు చేయాలని ఆర్.డి.ఓ ను ఆదేశించారు. పరేడ్ మైదానంలో పారిశుధ్య ఏర్పాట్లు, మంచినీరు సరఫరా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. విద్యార్థినీ, విద్యార్థులచే జాతీయ సమగ్రత, దేశ భక్తిని చాటేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ముఖ్య అతిథిగా సందేశం ను రూపొందించాలని సి.పి.ఓ ను ఆదేశించారు. మెడికల్ క్యాంపు, 108 వాహనం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని , అగ్ని మాపక వాహనం ఏర్పాటు చేయాలని అగ్ని మాపక శాఖ అధికారిని ఆయన ఆదేశించారు. పోలీస్ శాఖ చే గౌరవ వందనం, బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు అభివృద్ధి వివరిస్తూ వివిధ శాఖలు, శకటాలు స్టాళ్లను ఏర్పాటు చేయాలని, కార్యక్రమాలన్ని ప్రణాళిక బద్ధంగా జరిగేలా చూసుకోవాలని పేర్కొన్నారు.